

కళానికేతన్ ఛైర్మన్ రాజేంద్రకుమార్

# పెళ్లి చేయడం ఇక సులభం

క్షణం తీరిక లేని బ్రతుకుల్లో, జీవితంలో ఒక్కసారే వచ్చే 'కళ్యాణాని'కి ఎక్కువ సమయం కేటాయించాల్సి వుంటుంది. పందిళ్ళ తలంబ్రాల నుంచి ఆభరణాలు, దుస్తులు, పెండ్లి పత్రికలు... ఇలా అనేక వస్తువుల ఎంపిక కోసం చాలా సమయాన్ని వెచ్చించాల్సి వస్తుంది. ఇక మీదట ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు చేసిపెట్టడానికి వెడ్డింగ్ మాల్స్‌లు రెడీగా ఉన్నాయి. హైదరాబాద్‌లో కూడా కళానికేతన్ ఆధ్వర్యంలో ఓ వెడ్డింగ్ మాల్ ఇటీవలే ప్రారంభమయింది. వధూవరుల ఎంపిక తర్వాత మి గతా పనులన్నీ మేమే చేసిపెడతామని కళానికేతన్ ఛైర్మన్ రాజేంద్రకుమార్ అంటున్నారు.







కళానికేతన్ ఛైర్మన్ శ్రీ రాజేంద్రకుమార్ చెరగని చిరునవ్వులతో తమ అనుభూతుల్ని 'శ్రీరస్తు' పత్రికతో పంచుకున్నారు.

**ప్ర:** కళానికేతన్ వెడ్డింగ్ మాల్ ప్రత్యేకత ఏమిటి?

**జ:** వివాహానికి అవసరమైన అన్ని వస్తువులను సమకూర్చడం వెడ్డింగ్ మాల్ ప్రత్యేకత. పురోహితుడు నుంచి హనీమూన్ యాత్ర వరకు అన్ని సేవలు ఈ వెడ్డింగ్ మాల్‌లో లభిస్తాయి.

**ప్ర:** వెడ్డింగ్ మాల్ పెట్టడానికి కారణమేమిటి?

**జ:** పెళ్ళి సందర్భంలో కస్టమర్లు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి ఈ పనులను చేసిపెట్టేలా ఓ వెడ్డింగ్ మాల్ ఏర్పాటు చేస్తే ఎలావుంటుందోనని ఆలోచించాను. ఆ ఆలోచనను ఆచరణరూపంలో పెట్టాను.

**ప్ర:** వెడ్డింగ్ మాల్‌లో ఎలాంటి వస్తువులు, ఆభరణాలు దొరుకుతాయి?

**జ:** పెళ్ళికి అవసరమయిన సాంప్రదాయ బంగారు, వజ్రాలు, వెండి, ముత్యాలు, ఆభరణాల నుండి ఆధునికత ఉట్టిపడే ఫ్యాన్సీ ఆభరణాలు కూడా మా వద్ద లభిస్తాయి. అలాగే చూసేకొద్దీ చూడాలనిపించే డిజైన్లతో ఘాగ్రా చోళీలు, పట్టు, కాటన్, ఫ్యాన్సీ చీరలు, చిన్న పిల్లల దుస్తులు, బొమ్మలు, డ్రెస్ మెటీరియల్స్, కాస్మోటిక్స్, ఫెర్ఫ్యూమ్స్, ఫర్నీచర్స్ మొదలగు అన్ని వస్తువులు మా వద్ద పొందవచ్చు.

**ప్ర:** అన్ని తరగతులవారికి వెడ్డింగ్ మాల్ సేవలు అందుతాయా?

**జ:** ఖచ్చితంగా నూటికి నూరు శాతం అన్ని తరగతులవారు మా సేవలు అందుకోవచ్చు. ఆ దిశగానే ఈ వెడ్డింగ్ మాల్‌ను నిర్వహిస్తున్నాము.

**ప్ర:** చీరల ధరల గురించి చెప్తారా?

**జ:** నాలుగు వందల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు అన్ని రకాల చీరలు మా వద్ద లభిస్తాయి. మహిళలకు నచ్చేలా మా చీరలు డిజైన్ చేసి వుంటాయి.

**ప్ర:** మీ సేవల్ని కస్టమర్లు ఎలా పొందుతున్నారు?

**జ:** చాలా సంతోషంగా మా సేవల్ని కస్టమర్లు అందుకొంటున్నారు. మా ఆధునిక డిజైన్లు, నాణ్యత, బెస్ట్‌సర్వీస్ ఇవన్నీ కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి.

**ప్ర:** ప్రస్తుతం మార్కెట్‌లో వున్న పోటీని ఎలా ఎదుర్కొంటున్నారు?

**జ:** మా క్వాలిటీ, సరసమైన ధరలే మాకు శ్రీరామరక్ష.

**ప్ర:** జంట నగరాల్లో అతిపెద్ద మెన్ & కిడ్స్ షోరూంలు మీవేనా?

**జ:** అవునండి హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో అతిపెద్దదైన మెన్ & కిడ్స్ షోరూంలు మావే.

**ప్ర:** మీ భవిష్య ప్రణాళిక ఏమిటి?

**జ:** విజయవాడ, బెంగుళూరు, చెన్నైలలో కూడా కళానికేతన్ వెడ్డింగ్ మాల్‌లను ఏర్పాటు చేయనున్నాము.

ఇంటర్వ్యూ : ఎస్. హసీన్

